
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 2-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# హోటళ్లకు 'గ్యాస్ స్ట్రోక్'

- హైదరాబాద్‌లో రూ.3,315కు చేరిన వాణిజ్య సిలిండర్ రేటు
- కొరత సాకుతో ఇప్పటికే ప్రైవేట్ డీలర్ల దోపిడీ
- ఒక్కో సిలిండర్‌కు రూ.5 వేల వరకు వసూలు
- మెనూలో కోత..ధరల పెంపుతో నెట్టుకొస్తున్న హోటళ్లు
- తాజా భారీ పెంపుతో హోటళ్లు, రెస్టారెంట్లపై తీవ్ర ప్రభావం

ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం వ్యాపారుల 'పొయ్యి'పై నీళ్లు చల్లింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల అస్థిరతను సాకుగా చూపిస్తూ సామాన్యుడి నడ్డి సైతం విరిచే నిర్ణయం తీసుకుంది. 19 కేజీల వాణిజ్య (కమర్షియల్) సిలిండర్ ధరను ఏకంగా రూ.993 పెంచడంతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ ధర రికార్డు స్థాయిలో రూ.3,315కి చేరుకుంది. హైదరాబాద్‌లో 19 కేజీల సిలిండర్ ధర యుద్ధానికి ముందు రూ. 2,217 ఉంటే.. మార్చి 1న (మొదటి పెంపు) రూ.2,322కు, మే 1న (తాజా పెంపు) రూ.3,315కు చేరింది.






## కలం కార్మికులే సమాజానికి దిక్సూచి

2లో

- పనిగంటలకు అతీతంగా ప్రజాసేవలో నిత్యం అంకితభావం
- మే డే సందర్భంగా (కలం కార్మికులు) జర్నలిస్టులకు శుభాకాంక్షలు
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్



## ఖమ్మంలో ఘనంగా మేడే ఉత్సవాలు

2లో

- నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కొరకై కార్మికులు
- మేడే స్పూర్తి తోపోరాటాలకు సిద్ధం కావాలి
- సిఐటియు ఆలిండియా కార్యదర్శి ఎం.సాయిబాబ

# ఖమ్మంలో ఘనంగా మేడే ఉత్సవాలు

## నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కొరకై కార్మికులు మేడే స్ఫూర్తి తోపోరాటాలకు సిద్ధం కావాలి

## సిఐటియు ఆలిండియా కార్యదర్శి ఎం.సాయిబాబా





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకు కార్మికుల ఉసురు తీసేలా వున్న నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకు కార్మికులు మేడే పోరాట స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని సి ఐ టి యూ ఆలిండియా కోశాధికారి ఎం సాయి బాబా పిలుపు నిచ్చారు.కార్మిక దినోత్సవం సందర్భంగా 140వ మేడే వార్షికోత్సవ సభ శుక్రవారం నగరంలోని సాయి ప్రియ కోల్డ్ స్టోరేజి లో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షత న జరిగింది ఈ సభలో సాయి బాబా అతిధి గా పాల్గొని మాట్లాడారు.1886లో చికాగో నగరంలో 18గంటల పని విదానాన్ని ఆనాటి కార్మికుల పోరాటం వల్ల 8 గంటలకు కుదించ బడిందని నాటి నుండి కార్మికులు మేడే దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికుల శ్రమ దోపిడిని నాటి నుండి నేటి వరకు పెట్టుబడుదారులు, ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు, ప్రభుత్వాలు, పాలకులు కొనసాగిస్తున్నాయన్నారు. నేడు మనదేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు కార్మిక సంఘాలను నిర్మాణం చేసుకోనివ్వకుండా, సమ్మెలు, ఇతర అనేక రకాల హక్కులను కోల్పోయే ప్రమాదంలో కార్మిక రంగం ఉందన్నారు. కార్మికులను విచ్చిన్నం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడుదారులకు దళారులుగా మారి కార్మికుల శ్రమ దోపిడిని కొనసాగించే కుట్రలు చేస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యం కావాలన్నారు. సి ఐ టి యూ కార్మికులకుఅండగా ఉండి పోరాడుతుందన్నారు.కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన 2014 నుండి నేటి వరకు కార్మిక వ్యతిరేక విధానాలను నిసిగ్గుగా అమలు చేస్తున్నది అని విమర్శించారు.దీనికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని పిలుపు నిచ్చారు.తొలుత బోస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన జెండా ను ఆవిష్కరించారు.సీ ఐ టియూ నాయకులు యర్రా శ్రీకాంత్ విగ్రహానికి పూలమాల వేసి నివళులర్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాసరావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణు వర్ధన్, సంగం జిల్లా నాయకులు యర్రా మల్లిఖార్జున్ ఎస్ నవీన్ రెడ్డి ఎర్ర రమేష్ ఎస్ కే సైదులు బండారు యాకయ్య 31, 35 వ డివిజన్ల కార్పొరేటర్లు ఎర్ర గోపి ఎల్లంపల్లి వెంకట్రావు సిఐటియు జిల్లా నగర నాయకులు మద్దిసత్యం కొట్టే అలివేలు పాఠం సైదమ్మ వీరయ్య సాయిలు వీరయ్య కృష్ణ శ్రీను తులసిరామ్ పల్లి సతీష్ ఎర్ర రంజిత్ ఆవుల శ్రీను సైదులు సీతయ్య గుండాల సోమయ్య పత్తిపాక నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు

# కలం కార్మికులే సమాజానికి దిక్సూచి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:**
సమాజానికి కళ్లూ చెవుల్లా నిలిచే జర్నలిస్టులు పనిగంటలకతీతంగా ప్రజాహితానికి అంకితమై సేవలందిస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్– బీ – 2843) రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. మే డే దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ముందుగా జర్నలిస్టు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక బాధ్యత, ఒక త్యాగం, ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. సాధారణ కార్మికులకు ఎనిమిది గంటల పని పరిమితి ఉన్నప్పటికీ జర్నలిస్టులకు మాత్రం సమయం అనే పరిమితి ఉండదన్నారు. అర్ధరాత్రి ఆపరాత్రి అనే తేడా లేకుండ ఆసుపత్రిలో బాధిత కుటుంబంతో ఉన్నా సంఘటన స్థలంలో ఉన్నా ప్రజల కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండాల్సిన వృత్తి జర్నలిజమని స్పష్టం చేశారు. కలం కార్మికులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని, వారి కృషి లేకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అపారమని వారి అంకితభావం సమాజ అభివృద్ధికి పునాది అని కొనియాడారు. అయితే ఇంతటి సేవలందిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన జీతాలు లేకపోవడం అక్రిడిటేషన్ కార్డుల ఆలస్యం ఇండ్ల స్థలాల లేమి, హెల్త్ కార్డుల అవసరం పిల్లలకు ఉచిత విద్య, వృద్ధాప్యంలో భద్రత కోసం పెన్షన్లు ఇలాంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలరని ఐక్యతే వారి అసలైన బలం అని పిలుపునిచ్చారు. కలం శక్తి ఒకటైతే సమాజాన్ని మారుస్తుందనే విశ్వాసంతో అందరూ ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. కలం కార్మికుల ఐక్యతే వారి బలం వారి సేవే సమాజానికి వెలుగని అన్నారు.

### మధుసూధన్ కు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ఓ మధుసూదన్ … జర్నలిస్టుగా ఖమ్మం జిల్లాలో అనేక సేవలందించారని వారి అకాల మరణం జర్నలిస్టు లోకాన్ని కలచివేచిందని మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మధుశ్రీ అర్షద్ జిల్లా నాయకులు షేక్ జానీ పాషా గరిడేపల్లి వెంకటేశ్వర్లు టిబివిజిపి అధ్యక్షులు ఫయాజ్ సెక్రటరీ గణేష్ కొమిరె నాగేశ్వరరావు కె. కిరణ్ గోపీ కొరకొప్పుల రాంబాబు షకీల్ గోపాలకృష్ణ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో సాధభైనమా భూములపై భారీ అక్రమాలు..!

**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి ప్రతినిధి):**

ఇప్పటికే అమ్మకాలు పూర్తయిన భూములపై తిరిగి పట్టాలు మార్పిడి చేసి, పాస్‌బుక్ లు జారీ చేయిస్తూ లక్షల రూపాయలు దండుకున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు.రెవెన్యూ అధికారుల సహకారంతో అడ్డగోలుగా వ్యవహరిస్తూ కోట్ల రూపాయల విలువైన భూములను ఇతరుల పేర్లపై అక్రమంగా మార్పిడి చేశాడని గ్రామస్తులు మండిపడుతున్నారు.ధరణి వ్యవస్థలోని లోసుగుల ద్వారా మాడ్గుల తహసీల్దార్ కార్యాలయంలో ఇలాంటి భూ అక్రమాలు మరెన్నో జరిగి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు రెవెన్యూ అధికారులు పైరవి కార్లతో కుమ్మక్కై ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు మండల ప్రజలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

### సమగ్ర దర్యాప్తు చేయాలి - బాధితుల డిమాండ్

మాడ్గుల మండలంలో అక్రమంగా భూ బదలాయింపులపై జరిగిన వ్యవహారంలో జిల్లా రెవెన్యూ ఉన్నత అధికారులు, విజిలెన్స్ అధికారులు తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపి మామూళ్ల మత్తులో అందుకు సహకరించిన రెవెన్యూ అధికారులపై, భూ బాధలాయింపులకు తెరలేపిన పైరవీ కారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎర్రజెండా నీడన ఎగిసిన కార్మిక గర్జన:

# పెగడపల్లిలో ఘనంగా మే డే వేడుకలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** మే 01:చికాగో అమరవీరుల త్యాగ స్మరణతో పెగడపల్లి మండల కేంద్రం ఎర్ర సముద్రాన్ని తలపించింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీతో కార్మికులు తమ హక్కుల పోరాట పటిమను చాటారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ ఎర్రజెండాను ఆవిష్కరించి, విప్లవ నినాదాల మధ్య కార్మిక గర్జనను ప్రారంభించారు.?హక్కుల కోసం పోరుబాట – భూమేశ్వర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టేందుకు కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చట్టాల హరణ: పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.?వేతన భరోసా: కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, కాంట్రాక్ట్ వ్యవస్థను తక్షణమే రద్దు చేసి అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

అదనపు పని గంటల దోపిడీ: సూపర్ మార్కెట్లలో 12 గంటల పాటు వెట్టిచాకిరీ చేయించుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికులకు ఈఎస్ఐ, గ్రాట్యూటీ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.?తరలివచ్చిన కార్మిక సైన్యం: ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఓరుగంటి అరుణ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు బొమ్మన జమున, స్వామి, కడారి తిరుపతి సహా వివిధ గ్రామాల ఉపసర్పంచులు, వందలాది మంది కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ ఐక్యతను చాటారు. “అమరవీరుల త్యాగాలు వృథా పోనివ్వం.. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు విశ్రమించం” అంటూ విప్లవ నినాదాలతో పెగడపల్లి మార్మోగింది.



క్రైమ్ మిర్రర్

# ధాన్యం రైతుల కన్నీరు..పశువుల మేతగా మారిన పంట

**- నిర్వాహకుల నిర్లక్ష్యం, కొనుగోలు కేంద్రంలో అస్తవ్యస్త పరిస్థితులు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**
మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలోని వద్ద కొనుగోలు కేంద్రంలో నిర్వాహకుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. రైతులు కష్టపడి పండించిన ధాన్యం సరైన రక్షణ లేకపోవడంతో పశువులకు మేతగా మారుతున్న దృశ్యాలు కలచివేస్తున్నాయి. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని ఎలాంటి కవర్లు, షెడ్లు లేకుండా నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల పశువులు స్వేచ్ఛగా తిరిగి ధాన్యాన్ని తింటున్నాయి. రైతులు తమ పంటను అమ్మేందుకు కేంద్రానికి తీసుకొచ్చినప్పటికీ, అక్కడ సరైన ఏర్పాట్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడినా, ఎండ తీవ్రంగా ఉన్నా ధాన్యం రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము రాత్రింబవళ్లు కష్టపడి పండించిన ధాన్యం ఇలా పశువులకు ఆహారంగా మారడం బాధాకరం. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి, అని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, కొనుగోలు కేంద్రంలో సరైన సదుపాయాలు కల్పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియూ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామంలోని భవన నిర్మాణరంగం, హమాలి గ్రామపంచాయతీ ట్రాన్స్పోర్ట్ రంగాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని సిఐటియు మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ తెలిపారు.మే డే ను ఉద్దేశించి సురేందర్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల సాక్షిగా ఏర్పడ్డ మేడే ని ప్రపంచ కార్మికులు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది,అని రోజుకు 16 గంటలు పని చేయమని 8 గంటలు పనిచేస్తామని సాధించుకున్న రోజే మేడే అని అన్నారు. స్వాతంత్రం రాక ముందుకే కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన 29 చట్టాలు రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం జరిగింది అని వాటిని వెంటనే రద్దు చేయాలని మేడే సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కోడ్ వల్ల కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం రద్దయి 12 గంటలకు పెంచుతున్నారని అన్నారు. అదేవిధంగా కార్మికులు సంఘం పెట్టుకొని హక్కును కూడాకోల్పోతున్నారు, గతంలో ఏడుగురు సభ్యులు ఉంటే సంఘం రిజిస్ట్రేషన్ అయ్యేది ఇప్పుడు 100 మంది ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుంది చిన్న చిన్న పరిశ్రమలు సంస్థలు పనిచేసే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోయారని విమర్శించారు,అంతే కాకుండా ఈతరం చనిపోవడం లేదని సమ్మెల ద్వారా తమ హక్కులు సాధించుకునే హక్కు కూడా కోడ్ తీసివేయడం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు.అందుకే ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడెను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మేడే సందర్భంగా వ్యవసాయ మార్కెట్ నుండి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం పట్టణ కేంద్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జెండా దిమ్మె వద్ద సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జర్నీ జంగయ్య భవనిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు సింగార వెంకటేశం, మల్లబీరప్ప పోలేపాక శంకర్ కుమార్ గాడి పెల్లి నరసింహ నానాచర్ల రమేష్ సోములు నరసింహ రాముడు మల్లేశ భీమయ్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితాంతం పేదలు వ్యవసాయ కూలీల, కార్మికుల,పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప మహనీయుడని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు అన్నారు.శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 113 వ జయంతిని సిపిఎం మండల కార్యాలయం వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజలు వ్యవసాయ కూలీలు,కార్మికుల,దళితుల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు,ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా సైకిల్ పై వెళ్లి రాజకీయాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడన్నారు. పిల్లలు పుడితే తనలో స్వార్థంపెరుగుతుందనే భావనతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని తన జీవితం మొత్తం పేదల కోసం పనిచేసిన త్యాగమూర్తన్నారు, స్వాతంత్ర ఉద్యమ సమయంలో బాల్య దశలోనే పోరాటాలకు ఉత్తేజితులై కమ్యూనిస్టు పార్టీలో చేరి దక్షిణ భారతదేశంలో సిపిఎం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని సిపిఎం మొదటి జాతీయ కార్యదర్శిగా పనిచేశారని ఎంపీ,ఎమ్మెల్యేగా పార్లమెంటు,అసెంబ్లీలో చట్టసభలకు వన్నెతెచ్చిన రాజకీయ సిద్ధాంతకర్త అన్నారు, ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమైందని ఆయన చూపిన దోపిడీ,పీడనలేని సమ సమాజం కోసం,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని,ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని అన్నారు.సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచంద్రర్,కవిడే సురేష్, దుబ్బ లింగం, బూడిద మనమ్మ,భీమనబోయిన జంగయ్య,పట్టణ శాఖ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి నానచర్ల రమేష్, నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర,దొడ్డి బిక్షపతి,కర్నాటి మత్స్యారాణి, కొమ్ము స్వామి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి,మారబోయిన ముత్యాలు,మైసొల్ల నరేందర్, దుబ్బ నరసింహ, నకిరేకంటి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



# మహదేవ్‌పూర్‌లో ఘనంగా వివాహ వేడుకలు

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ, మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత హాజరు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో శ్రీపతి రాజాబాపు కుమార్తె సురక్ష (రవళి) మరియు నవనీత్‌ల వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ, మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు వధూవరులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. వివాహ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగి అందరినీ ఆకట్టుకున్నాయి.

# ఉదయసముద్రం కాలువ పనులు పూర్తిచేసి మునుగోడుకు నీరు అందించాలి

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి**

**మునుగోడు రైతాంగానికి అండగా పాల్వాయి స్రవంతి**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఉదయ సముద్రం కాలువ పనులను తక్షణమే పూర్తి చేయాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి డిమాండ్ చేశారు..శు క్రవారం ఒక ప్రకటనలో మాట్లాడారు..మునుగోడు నియోజకవర్గ రైతుల దశాబ్దాల కలలను సాకారం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉదయ సముద్రం ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని గ్రామాలకు రావాల్సిన కాలువ పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలి. దీనివల్ల వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది.పలివెల మునుగోడు కాలువ: పలివెల చెక్ డ్యామ్ నుండి మునుగోడు పెద్ద చెరువుకు వచ్చే కాలువ పనులను వెంటనే చేపట్టి ,ఈ కాలువ పూర్తయితే సుమారు 8 గ్రామాల రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుంది.రైతు సంక్షేమమే ధ్యేయంగా, ఈ నెలలోనే ఈ పనులన్నీ పూర్తి చేసి మునుగోడు అన్నదాతలకు భరోసా కల్పించాలి అని కోరారు.

# ఉపాధి హామీ కూలీలకు మేడే శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్

**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో మే డే దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్ ఉపాధి హామీ కూలీలకు మేడే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్స్ అందించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి పృధ్వికుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ రాములు,ఆశ కార్యకర్త మంజుల, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.





## కొరటికల్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు - సర్పంచ్ సుశీల హనుమంతు గౌడ్‌కు కాంగ్రెస్ నేతల అభినందనలు

**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం(బెల్ట్ షాపుల నిర్మూలన)ను కట్టుదిట్టంగా అమలు చేస్తూ గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతున్న సర్పంచ్ కట్టేకోల సుశీల హనుమంతు గౌడ్ ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి మరియు ప్రజా ఆరోగ్యం దృష్ట్యా చేపట్టిన ఈ నిర్ణయం ప్రశంసనీయం అని, ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## పల్లెర్ల హమాలీ సంఘానికి గర్షకోట లింగయ్య సేవలు చిరస్మరణీయం



**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన గర్షకోట లింగయ్య స్మారకార్థంగా,మేడే సందర్భంగా(కార్మికుల దినోత్సవం)వారి కుమారులు హమాలీ కుటుంబ సభ్యులను గౌరవించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులకు టీ-షర్ట్ మరియు కండువాలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా వారి కుమారులు మాట్లాడుతూ, హమాలీ కుటుంబ సభ్యుల మధ్య తమ తండ్రి గర్షకోట లింగయ్య లేకపోవడం చాలా బాధాకరమని భావోద్వేగంగా తెలిపారు. కష్టజీవులైన హమాలీల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వడం తమ తండ్రి ఆశయమని పేర్కొన్నారు. అలాగే హమాలీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ లింగయ్య కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లోడి శ్రీహరి, సామ నరేందర్ రెడ్డి, నోముల స్వామి (కారోబార్ )వారి కుమారులు నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, గర్షకోట మచ్చగిరి, లోడి రాజు గౌడ్, నోముల మల్లేష్ గౌడ్, లోడి ప్రవీణ్,హమాలీ కార్మికులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం

**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామ పంచాయతీ శుక్రవారం రోజున గ్రామ పంచాయతీలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే రైతు అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు రైతులకు మార్కెట్లో గిరాకీ కలిగిన వరిరకాలు, తక్కువ యూరియా వాడకం,పంట మార్పిడి,నీటి ఆదా,సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ లక్ష్మీప్రసన్న, మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసులు,సర్పంచ్ బీసు ధనలక్ష్మి, ఉప సర్పంచ్ నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**-మాటూరి బాలరాజు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను ఎండగడుదామని నాటి అమరుల స్ఫూర్తితో మేడే సందర్భంగా హక్కుల రక్షణకైపోరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల వ్యాప్తంగా మేడే సందర్భంగా, వలిగొండ మండల కేంద్రం వలిగొండ పట్టణం,సిపిఎం కార్యాలయంతో పాటు,మొగిలి పాక,తుర్కపల్లి, గొల్నేపల్లి,పహిల్వాన్ పురం, టేకుల సోమారం,సంగెం,దాసి రెడ్డిగూడెం, గ్రామాల్లో జండావిష్కరణలు జరిగాయి.మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం వద్ద మేడే ను పురస్కరించుకొని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జెండావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మికులకు హక్కులు,అవకాశాలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు 1886 మే 1 వ తేదీన అమెరికా నడిబొడ్డున చికాగో నగరాన 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా శ్రామికులు ఐక్యమై పోరాడారని నాడు వారిపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జర్పడంతో వారి నెత్తురు మడుగులో నుండి ఎర్ర జెండా పుట్టిందన్నారు.దాంతో ప్రపంచమంతా ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందని నేటి పాలకులు ప్రాచీన యుగంలో శ్రామికులను శ్రమదోపిడి చేసుకున్న విధంగా పని గంటలను 12 గంటలకు పెంచి పురాతన వ్యవస్థను తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు పని గంటలు పెరగడంతో కార్మికులపై తీవ్రమైన భారం పడి వారు నిరుద్యోగులుగా మారుతున్నారని దీంతో నిరుద్యోగం మరింత తీవ్రమవుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు.దేశంలో సమ్మె చేసే హక్కు,పోరాడే హక్కు ప్రశ్నించే హక్కులు లేకుండా చేయడం కోసం అనేక కుట్రలను ముందుకు తెస్తుందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగి ప్రజల ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని రైతులు కూలీలుగా మారుతున్నారని విమర్శించారు 2022-23 ప్రపంచ సర్వే ప్రకారం దేశంలో 1శాతం మంది సంపన్నులు 22.6 శాతం ఆదాయాలను మరియు 40.1 శాతం దేశ సంపదను సొంతం చేసుకుంటున్నారని నాటి బ్రిటిష్ కాలంలో కూడా ఇలా జరగలేదన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేట్ల, పెట్టుబడుదారుల బొజ్జ నింపుతుందన్నారు. అదేవిధంగా దేశంలో 50 శాతం మంది ప్రజల వద్ద 3 శాతం సంపద కూడా లేకుండా పోయిందన్నారు. మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నాలు చేసిందని రైతాంగ తిరుగుబాటుతో వెనక్కుతగ్గిందన్నారు. దేశంలో రోజు కూలి 300 రూపాయలకు పడిపోయిందని ప్రజలు మూడు పూటల పౌష్టికాహారంతో కూడిన తిండి తినలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిధుల లేమితో నీరుగార్చే ప్రయత్నం చేస్తూ పథకాన్ని తొలగించే కుట్రలుచేస్తుందన్నారు ప్రజలు,కార్మికులు, కర్షకులు బిజెపి పాలనపై తిరగబడి వారి విధానాలను ఎండగట్టాలని మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్,మెరుగు వెంకటేశం,పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,పార్టీ మండల కమిటీ సభ్యులు మొగిలి పాక గోపాల్,కల్లూరి రామచంద్రర్,చీర్క శ్రీశైలం రెడ్డి, కల్లూరి ముత్యాలు,దుబ్బ లింగం,కవిడే సురేష్,భీమనబోయిన జంగయ్య,బూడిద మనమ్మ,నాయకులు దొడ్డి బిక్షపతి,శీలం ఇందిర,కర్నాటి మత్స్యారాణి,కొండూరు సత్తయ్య,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు బొడ్డు పల్లి బిక్షపతి,పలుసం స్వామి,గుండెపురి నరసింహ,చేగూరి నగేష్,కొమ్ము స్వామి,గంగాపురం కిష్టయ్య, నాయకులు సల్ల ఐలయ్య,ఏనుగు సాయి రెడ్డి,రాధారపు మల్లేశం,తుమ్మల నర్సిరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,బందారపు ధనంజయ,జక్క రాఘవరెడ్డి, గంగాపురం వెంకటేశం, మైసొల్ల నరేందర్,దుబ్బ నరసింహ,నకిరేకంటి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను పరిరక్షించాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** వలిగొండ మండల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జెండా దిమ్మలపై అరుణ పతాకాలను ఎగరవేసిన జిల్లా పార్టీ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అనంతరంమాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్రం భారతదేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తున్న కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పోరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నరని 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది అని అన్నారు.ఏప్రిల్ మొదటి వారం నుండి లేబర్ కోడ్స్ కు శ్రీకారం చుట్టి 12 గంటల పని దినాన్ని తీసుకొచ్చింది అనిఅన్నారు.మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలపరచాలని అన్నారు.మహిళలకు ఆర్టీసీకి ఆధార్ కార్డు అనుసంధానమైన తరువాత ఆటో కార్మికుల జీవన ప్రమాణాలను రోజురోజుకు మరింత దిగజారుతున్నాయని అన్నారు. అదేవిధంగా కార్మికులకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు, విద్య వైద్యం మరింత దూరమవుతుందని ఆయనఅన్నారు.సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ, నిరుద్యోగులను ఆదుకోవాలని ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ కల్పించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్,మండల సమితి సభ్యులు బొడిగ సుదర్శన్, చొప్పరి వెంకటేష్, కనక బోయిన ఆంజనేయులు, నందు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక , కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం






## మండు టెండలో మహా సాహసం చేసిన వాసవి క్లబ్

**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** గత కొద్ది రోజులుగా ఎండల మూలంగా వాతావరణంలో మార్పుతో ప్రజలు వేడిమి తాపం తట్టుకోలేని పరిస్థితి ఉదయం ఎనిమిది కాగానే సూర్య ప్రతాపం చవి చూసే క్రమంలో బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చైర్మన్ పొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్తా మరియు క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కమిటీ సహకారంతో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎండ వేడి నుండి ప్రజలకు కాస్త సేద తీరే విదంగా "మజ్జిగ "పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీ ఆర్టీసీ సిబ్బంది,ఆటో,ఆటో ట్రాలీ సిబ్బంది,దారిలో వెళ్లే ప్రతీ ఒక్కరు చల్లని మజ్జిగ సేవించి క్లబ్ మెంబెర్స్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్తా అధ్యక్షులు కార్యదర్శి రాజేందర్,శ్రీనివాస్ మాటల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గత పదకొండు సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాలు చెట్లు నాటడం స్కూల్లో బుక్స్ పశీపిణీ. మోటివేషన్ క్లాసులు వివిధ రకాల ప్రజా అవసర కార్యక్రమం మా క్లబ్ మెంబెర్స్ సహకారంతో ప్రతీ సంవత్సరం ఎండ కాలంలో మజ్జిగ పంపిణి కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్బంగా సామజిక కార్యకర్త రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డా లక్ష్మీవీరమల్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వాసవి క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని క్లబ్ ఆధ్వర్యంలో ఇంకా అనేక ప్రజా కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగించాలి అని క్లబ్ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త వేణు కూడా వాసవి క్లబ్ వారిని కొనియాడుతూ ఈ క్లబ్ ఇంకా అనేక జిల్లాలో కూడా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల అత్యంత అవసరాలు తీర్చేందుకు ముందుకు పోతుంది అని క్లబ్ నిర్వాహకులను అభినదించారు.

## రైస్ మిల్లు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గల హనుమాన్ బిన్ని మోడ్రన్ రైస్ మిల్లులో మిషన్ ఆపరేటర్ గా పుటియన్ గ్రామం చందులి జిల్లా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంనికి చెందిన కృష్ణఏహన్సులాల్ మిషన్ ఆపరేటర్ గా గత వారం రోజులుగా పని చేయుచుండగా 30/04/2026 న దాదాపు 18:00 నుండి 19:00 గంటల సమయంలో ప్రమాదవశాత్తు హైడ్రాలిక్ యంత్రం అతనిపై పడింది. హైడ్రాలిక్ యంత్రం యొక్క తీవ్రమైన ఒత్తిడి అతను భుజాలను నలిపియడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు అతని వెంటనే బయటకు తీసి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందడం జరిగింది. ఫిర్యాదుదారుడు ప్రేమ్ నారాయణ్ యాదవ్ సంబంధిత రైస్ మిల్లు యాజమాన్యంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలియజేశారు.

## సిపిఎం ఆత్మకూరు మండల కార్యదర్శి వేముల బిక్షం




**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను ఎండ గడుదామని నాటి మేడే స్ఫూర్తితో హక్కుల రక్షణకై పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చారు. శుక్ర వారం రోజున మండల వ్యాప్తంగా 'మేడే' సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ తుక్కాపురం పల్లెర్ల తో పాటుగా అన్ని గ్రామాల్లో జండావిష్కరణలు జరిగినాయి .అనంతరం ఏర్పాటు చేసిన సభలకు ముఖ్య అతిథిగా హాజరైన మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మికులకు హక్కులు,అవకాశాలు లేకుండా చేస్తున్నారని ప్రాచీన యుగంలో శ్రామికులను శ్రమదోపిడి చేసుకున్న విధంగా నేటి సమాజంలో పని గంటలను పెంచి పురాతన వ్యవస్థను తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. పని గంటలు పెరగడంతో కార్మికులపై తీవ్రమైన భారంపడి వారు నిరుద్యోగులుగా మారుతున్నారని దీంతో నిరుద్యోగం మరింత తీవ్రమవుతుందన్నారు, కార్మికులకు పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచి కార్పొరేట్లకు పెట్టుబడు దారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. దేశంలో సమ్మె చేసే హక్కు,పోరాడే హక్కు ప్రశ్నించే హక్కులు లేకుండా చేయడం కోసం అనేక కుట్రలను ముందుకు తెస్తుందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగి ప్రజల ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని రైతులు కూలీలుగా మారుతున్నారని విమర్శించారు .కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేట్ల, పెట్టుబడుదారుల బొజ్జ నింపుతుందన్నారు. అదేవిధంగా దేశంలో 50% మంది ప్రజల వద్ద 3% శాతం సంపద కూడా లేకుండా పోయిందన్నారు. మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నాలు చేసిందని రైతాంగ తిరుగుబాటుతో వెనక్కు తగ్గిందన్నారు. దేశంలో రోజు కూలి 300 రూపాయలకు పడిపోయిందని ప్రజలు మూడు పూటల పౌష్టికాహారంతో కూడిన తిండి తినలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిధుల లేమితో నీరుగార్చే ప్రయత్నం చేస్తూ పథకాన్ని తొలగించే కుట్రలు చేస్తుందన్నారు. ప్రజలు, కార్మికులు, కర్శకులు బిజెపి పాలనపై తిరగబడి వారి విధానాలను ఎండగట్టాలని మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు రచ్చ గోవర్ధన్,వి గోపాల్ రెడ్డి,రామిరెడ్డి,రాసమల్ల సత్తయ్య, గునబోయిన స్వామి, భాషబోయిన రాములు, తుమ్మలగూడెం యాదయ్య, మల్లెల శ్రీశైలం, ఎరుకల పాపయ్య,మరిపెల్లి మల్లయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రేసు ఆదిరెడ్డి,ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్, బండ బీరయ్య,నాయిని యాదిరెడ్డి, కనబోయిన అంజయ్య, గాదే ఎల్లయ్య, నాయిని కృష్ణారెడ్డి, సంఘపాక స్వామి,కూరెళ్ళ నాగయ్య, పాల్గొన్నారు.

# అనాజిపురంలో రైతులతో కలిసి బీజేపీ అర్ధనగ్న నిరసన

## వడ్ల కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం



**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని అనాజిపురం గ్రామంలో మండల కిసాన్ మోర్చా భీమిడి తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్య నిర్వహణపై రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తూ నిరసన తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే విధమైన నిర్లక్ష్య ధోరణి అవలంబించడం వల్ల ప్రజలు తిరస్కరించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే అధికంగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. సుమారు 25 రోజుల ఆలస్యంగా ప్రారంభించిన ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 86 ధాన్యం కుప్పల్లో కేవలం రెండు కుప్పలు మాత్రమే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఈ పరిస్థితుల వల్ల రైతులు బయట దళారులకు తక్కువ ధరలకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. మిల్లర్లు ఫస్ట్ క్లాస్ ఫైన్ వడ్లకు కూడా బస్తాకు ఒక కిలో తాలు కింద శార్టేజీ కింద లారీకి3 క్వింటాల్ల నుండి 5క్వింటాల్ల వరకు కోత విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని తెలిపారు. రానున్న వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడిసి భారీ నష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో రైతు పండించిన ప్రతి ధాన్య గింజను కొనుగోలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దళారులు, మిల్లర్లకు అనుకూలంగా పనిచేస్తోందని ఆరోపించారు. రైతుల వడ్లను వెంటనే కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యదవ్ , యాదాద్రి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనసయ్య, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య , మండల ఉపాధ్యక్షులు లేల్లెల బాలనర్సయ్య, కడమంచి సైదులు, ఇట్టబోయిన ఆంజనేయులు, నాయని ఉపేందర్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

క్రైమ్ మిర్రర్



## హెచ్‌పీవీ టీకాలు వేగవంతం చేయాలి

**రాష్ట్ర పరిశీలకుడు డేవిడ్ దామర్ ఆదేశం**



**మంచిర్యాల, మే 1 (క్రైమ్ మిర్రర్)** జిల్లాలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశీలకుడు డేవిడ్ దామర్ అధికారులకు సూచించారు. శుక్రవారం జన్నారం,దండేపల్లి, వెంకట్రావుపేట్,పాత మంచిర్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎన్టీఆర్ నగర్ ఉపకేంద్రాన్ని సందర్శించి మాతా శిశు సంరక్షణ కేంద్రాల్లో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత ఆదేశాల మేరకు డిపిహెచ్ఎన్ ఆర్.ఎస్. పద్మ,మార్త శ్రీనివాస్, అఖిల్ పాషా బృందం వివిధ కేంద్రాల్లో కార్యక్రమ అమలును సమీక్షించింది. ఈ సందర్భంగా పరిశీలకుడు మాట్లాడుతూ,14 సంవత్సరాలు నిండిన బాలికలకు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకాలు ఇవ్వాలని,ఆశా కార్యకర్తలు గ్రామాల వారీగా సర్వే చేసి అర్హులైన బాలికల వివరాలు సేకరించాలని సూచించారు. పాఠశాలలకు సెలవులు ఉండటంతో తల్లిదండ్రుల్లో అవగాహన పెంచి టీకాల ప్రాముఖ్యత తెలియజేయాలని తెలిపారు. హెచ్‌పీవీ టీకా ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. రోజువారీ పురోగతిని వాట్సాప్ గ్రూపుల ద్వారా పర్యవేక్షించి వివరాలు జిల్లా కేంద్రానికి అందించాలని సూచించారు. జిల్లాలో వైద్య సేవలు, టీకా ప్రచారంపై పోస్టర్లు, పాంప్లెట్లు, ఫ్లెక్సీలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ వివరించారు. కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేసిన పరిశీలకుడు,రేపటి నుంచి మరింత ముమ్మరంగా టీకా కార్యక్రమాన్ని కొనసాగించాలని నోడల్ అధికారి ఆర్.ఎస్. పద్మకు సూచించారు.



**జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ బాలాపూర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ సెంటర్ వద్ద మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వంగెటి మధుసూదన్ రెడ్డి, సుధాకర్ అశోక్, అంజయ్య, యాదగిరి, మల్లేష్, యశోద తదితరులు పాల్గొన్నారు.**

**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

# పాలకవీడులో లో ఘనంగా మేడే వేడుకలు





**ఎర్రజెండాతో ఉత్సాహంగా కార్మికుల ప్రదర్శన**

**మేడే స్ఫూర్తితో నూతన కార్మిక చట్టాల రద్దుకై పోరాడాలి**

**సిపిఎం మండల కార్యదర్శి,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్**

**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ (పాలకీడు)**

మండలంలోని అన్ని గ్రామాల్లోనీ కమ్యూనిస్టు నాయకులు , కార్మికులు, తాపీ, మేస్త్రి హమాలీలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, మండలంలో డప్పు చప్పులతో ఊరేగింపుగా బయలుదేరి మేడే జెండాను ఎగరవేశారు. పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కార్మికులు ర్యాలీ నిర్వహించి అనంతరం సిపిఎం జెండాను సిపిఎం మండల కార్యదర్శి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ ఎర్రజెండాను ఆవిష్కరించారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు తమ రక్తాన్ని చిందించి ఎనిమిది గంటల పని విధానాన్ని చట్టంగా తీసుకొచ్చుకున్నారని, కానీ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నూతన కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని వాటి రద్దుకై మే డే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య ,మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి, సిపిఎం మండల నాయకులు మాతంగి ఏసురత్నం, మల్లారెడ్డి, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి ,ఆర్లపూడి వీరభద్రం ,నన్నెపంగా రమేష్ ,భవన నిర్మాణం సంఘం నాయకులు వేముల రామయ్య,పరంగి కృష్ణ, టిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు పెరుమాళ్ళ సతీష్, సర్పంచ్ మంద నాగయ్య ,ఆశ వర్కర్ స్వప్న, మీసాల బాలయ్య ,మీసాల చంటి వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఓ.సీ చెక్కులు అందజేత

**చౌటుప్పల్,మే 01, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామానికి చెందిన గుండు కళావతి, ఎల్లం బావి గ్రామానికి చెందిన కనకాల అనితలకు మంజూరైన రూ. 2,50,000/-, 1,50,000/- రూపాయల విలువ గల ఎల్.ఓ.సీ చెక్కులను లబ్ధిదారులకు చెక్కులను శుక్రవారం లక్కారం గ్రామ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బ రాజు గౌడ్ ల చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, పెద్దగోని రమేష్ గౌడ్, బండమీది వెంకటేష్,ఎల్లం బావి, కుంట్ల గూడెం, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# చికాగో కార్మిక అమరుల స్ఫూర్తితో ఉద్యమించండి

**ఐఎఫ్టీయూ శక్తి హమాలి యూనియన్ ఆధ్వర్యంలో 140వ "మేడే"**

**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** చికాగో కార్మిక అమరవీరుల స్ఫూర్తితో దేశంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని అఖిల భారత రైతు –కూలీ సంఘం (ఏ ఐ కె ఎం ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపు నిచ్చారు. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో భారత కార్మిక సంఘాల సమైక్య, శక్తి హమాలీ సంఘం ఆధ్వర్యంలో 140వ "మేడే" కార్మిక దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ హమాలీ సంఘం అధ్యక్షులు గ్యార నరసింహులు అరుణపతాకం ఎగురవేసినారు. చికాగో కార్మిక అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్బంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ పని గంటల తగ్గింపు కోసం, శ్రమకు తగ్గ వేతనం కోసం చికాగో కార్మికులు పోరాడి ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి రక్తంలో ముంచి ఎత్తినదే "ఎర్రజెండా" అని అన్నారు. ఎర్రజెండా నేతృత్వంలో ప్రపంచంలో దేశంలో అనేక కార్మిక, రైతు కూలీ పోరాటాలు



జరిగాయని అన్నారు. దిక్కు మొక్కు లేని జనానికి ఎర్రజెండా బాసటగా నిలిచిందని అన్నారు. ఎర్రజెండా ఆవిర్భవించిన రోజులు మేడే అన్నారు. లక్షల ఎకరాల భూములను నిరుపేదలకు పంచిందని కొనియాడారు. మేడే అంటేనే "ఎర్రజెండా" అని కొనియాడారు. నేడు కార్మికులను, రైతు కూలీలను వంచిస్తున్న పాలక పార్టీలకు మేడే స్ఫూర్తితో గుణపాఠం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(యం యల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బర్మా బాబు, హమాలీ సంఘం సీనియర్ నాయకులు సుంచు రాములు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు బీబీనగరం బాబు, సుంచు ఆంజనేయులు, గ్రామ నాయకులు, నమిలే ఎల్లయ్య, పారెల్లి సురేష్, నమిలే యాదగిరి, పారెల్లి వెంకటయ్య, వంగపల్లి యాదగిరి, గ్యార మహేందర్, పట్నం నరేందర్,వెంకటేష్, నర్సింలు, వెంకటయ్య, మంజుల, ఎల్లమ్మ, పుష్పమ్మ,రాణి పాల్గొన్నారు.

# వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలు

**బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధుని ఆశయాలు ఆదర్శం వాత్సల్య గ్రూప్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్**



**ఆత్మకూరు ఎం, మే01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ శు క్రవారం రోజు బుద్ధ పూర్ణిమ సందర్భంగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, అహింస, మానవత్వం మార్గాన్ని చూపిన మహామానవుడు గౌతమ బుద్ధుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుద్ధుడు చూపిన దయ, కరుణ, సహనం, సమానత్వ భావనలు ప్రతి మనిషి ఆచరించాల్సిన గొప్ప జీవన సూత్రాలని అన్నారు. బుద్ధ పూర్ణిమ మనకు శాంతి, సత్యం, ధర్మం మార్గంలో నడవాలని గుర్తుచేసే పవిత్ర దినమని తెలిపారు. విద్యార్థులు బుద్ధుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జ్ఞానం, క్రమశిక్షణ,మానవత్వంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు సమాజ నిర్మాణానికి శాశ్వత మార్గదర్శకాలని అన్నారు. బుద్ధుడు చెప్పిన శాంతి, అహింస, సమానత్వం, మానవసేవ వంటి విలువలు నేటి యువతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా ప్రతి ఒక్కరూ బుద్ధుని ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. విద్యతో పాటు మంచి విలువలు అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.ఈ సందర్భంగా వాత్సల్య గ్రూప్ యాజమాన్యం అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బందికి బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. జై భీమ్! జై బుద్ధా! అంటూ నినాదాలు చేశారు. వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ మొగిలిచర్ల ప్రదీప్, ప్రిన్సిపల్ బి. వి. రెడ్డి, ఎకాడమిక్ ఇంచార్జ్ సురేష్, వాత్సల్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ భవాని, అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేందర్, రామాంజనేయులు, సునీల్, ప్రవంతి, వెంకటేశ్వర్లు, నర్మదా, రేఖ, అనూష, పరమేశ్వరి, రచన, హేమలత, ఉమా మహేష్, గుమ్మడెల్లి రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా నేడు లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా హస్తినాపురంలోని జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సభ్యులందరూ కుటుంబ సమేతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం (దిన్ దయాల్ నగర్) చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా తెలిపారు.

# కార్మిక దినోత్సవ వేళ 'చిల్వకోడూరు' ఫీల్డ్ అసిస్టెంట్‌కు అరుదైన గౌరవం: మంత్రి చేతుల మీదుగా ఘన సన్మానం



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)**

మే 01: శ్రమకు గుర్తింపు, అంకితభావానికి ప్రతిఫలం దక్కింది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా చిల్వకోడూరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్.కె. ఖలీద్ పాషా తన అద్భుతమైన పనితీరుతో జిల్లా స్థాయి ప్రశంసలు అందుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ (×ణాజ) కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించరు

**ఉపాధి హామీలో రికార్డు స్థాయి పని దినాలు**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు అత్యధిక పని దినాలు కల్పించడంలో ఖలీద్ పాషా చూపిన చొరవను జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందించింది. చిల్వకోడూరు గ్రామంలో ఏటా 3 నుండి 4 నెలల పాటు నిరంతరాయంగా ఉపాధి పనులు కల్పిస్తూ, ప్రతిరోజూ 300 నుండి 400 మంది కూలీలకు ఉపాధి చూపుతూ ఆయన ఆదర్శంగా నిలిచారు.?ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, ఉపాధి కల్పనాధికారి సద్దమ్మ, అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ మరియు ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖలీద్ పాషా సేవలను కొనియాడుతూ మంత్రి ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వరుస అవార్డుల పంట?ఖలీద్ పాషాకు ఇలాంటి గౌరవం దక్కడం ఇదే మొదటిసారి కాదు. గతంలో: వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆయన చేసిన సేవలకు సన్మానం అందుకున్నారు. ఇటీవల కమిషనర్ మేడం చేతుల మీదుగా ?1,000 నగదు ప్రోత్సాహకం మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నిరంతరం కూలీల సంక్షేమం కోసం శ్రమిస్తూ, జిల్లా అధికారుల నుండి పలుమార్లు ప్రశంసలు అందుకుంటున్న ఖలీద్ పాషాపై గ్రామస్తులు మరియు తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రమకు పట్టాభిషేకం: రంగదామునిపల్లి

**( ఎం పీ డబ్ల్యూ )బిరుదుల.చంద్రయ్యకు జిల్లా స్థాయి పురస్కారం...!**



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** మే 01: నిరంతర శ్రమ, అంకితభావంతో పనిచేసే కార్మికుడికి దక్కే అతిపెద్ద గౌరవం ఇది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా గొల్లపల్లి మండలం, రంగదామునిపల్లి గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ (ఎంపీ డబ్ల్యూ ) బిరుదుల చంద్రయ్య జిల్లా స్థాయి ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు.మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం జగిత్యాల జిల్లా ఐడీఓసీ కలెక్టరేట్ వేదికగా జరిగిన ఘనమైన వేడుకలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గారు చంద్రయ్యను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్యం మరియు నిరంతర సేవల్లో చంద్రయ్య కనబర్చిన అద్భుతమైన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.?ఈ సన్మాన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ గారితో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఒక సామాన్య కార్మికుడి సేవలను గుర్తించి, జిల్లా వేదికపై ఇంతటి గౌరవం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి గర్వకారణం రంగదామునిపల్లి గ్రామంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న చంద్రయ్యకు ఈ అవార్డు రావడం పట్ల గొల్లపల్లి మండల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు. "చంద్రయ్య పడే కష్టానికి ఈరోజు సరైన గుర్తింపు దక్కిందని, ఇది గ్రామ మొత్తానికి గర్వకారణం" అని వారు కొనియాడారు.

# సమైక్య స్ఫూర్తితో కార్మికుల హక్కులను సాధించుకుందాం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** 140వ మేడే దినోత్సవం సందర్భంగా బడంగ్ పేట్ సర్కిల్లోని గుర్రంగూడ, నాదర్గుల్, అల్మాస్గూడ, బడంగ్పేట్, మల్లాపూర్, బాలాపూర్ చౌరస్తా, మామిడిపల్లి, మీర్పేట్, జెల్పెల్లి ప్రాంతాలలో సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత రంగం మున్సిపల్ వర్కర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి, ట్రాన్స్ పోర్ట్ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున మేడే ఉత్సవాల్లో పాల్గొని కార్మిక వర్గం ఐక్యతని చాటుతూ జండా ఆవిష్కరణలలో పాల్గొన్నారు. అనంతరం గోరెంకల నర్సింహా, జంగయ్య మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమరవీరుల రక్త తర్పణం వల్ల వేలాదిమంది కార్మికుల బలిదానాలతో ఏర్పడిన మేడే స్ఫూర్తితో ఈనాటి కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న అనాలోచిత విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చిందని దానివల్ల దేశంలోని కార్మిక వర్గంపైనా పని గంటల భారం అదనంగా పడుతుందని, కార్మికుల హక్కులని కాలరాస్తుందని కార్మికులకు స్వేచ్ఛ లేకుండా చేస్తుందని విమర్శించారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని మళ్లీ మన ఓటు వేసి గెలిపించిన నాయకులే 10 గంటలు 12 గంటలు పని చేయాలని చట్టాలు చేయడం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. మున్సిపల్ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు అంగన్వాడీ ఆశ వర్కర్స్, కంపెనీలలో పనిచేసే కార్మికులు, ట్రాన్స్ పోర్ట్ రంగం కార్మికులు, ఉద్యోగస్తులు ఐక్యంగా కలిసి ఉద్యమాలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మేడే స్ఫూర్తితో పోరాటాలు చేసి మన హక్కులు సాధించుకోవాలని ఆ పోరాటాలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఎం పార్టీ బాలాపూర్ మండల ఇన్చార్జి గోరెంకల నరసింహ, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జంగయ్య సిఐటియు బాలాపూర్ మండలం బాధ్యులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, ప్రకాష్ రెడ్డి, సుంకోజి యాదగిరి చారి తెలిపారు.

# ఆర్కే.పీ సి.హెచ్.పి లో ఘనంగా మే డే ఉత్సవాలు

## కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి: వాసిరెడ్డి సీతారామయ్య

**రామకృష్ణాపూర్,మే 1 (క్రైమ్ మిర్రర్)** ఆర్కే.పి సి.హెచ్.పి లో ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య,సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. సి హెచ్ పి ఫిట్ కమిటీ సభ్యులు,కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 1న జరుపుకునే ఈ దినోత్సవం కార్మికుల హక్కులు, గౌరవం, సమానత్వం కోసం సాగిన పోరాటాలకు ప్రతీక అని తెలిపారు. 19వ శతాబ్దంలో కార్మికులు 12 నుండి 16 గంటలపాటు పని చేయాల్సిన దుర్భర పరిస్థితులను ఎదుర్కొన్నారని గుర్తు



చేశారు. 8 గంటల పని సమయం కోసం కార్మికులు చేసిన ఉద్యమాలు చరిత్రలో కీలక మలుపు తిప్పాయని అన్నారు.1886లో అమెరికాలో జరిగిన సమ్మెలు, ముఖ్యంగా చికాగోలోని హేయ్‌మార్కెట్ సంఘటన మే డేకు చారిత్రక నేపథ్యంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆ పోరాటాల్లో ప్రాణత్యాగం చేసిన కార్మికుల త్యాగ ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా కార్మిక చట్టాలలో మార్పులు వచ్చాయని తెలిపారు.సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అపారమని, వారికి సముచిత వేతనం, సురక్షిత పనివాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మే డే కేవలం సెలవు దినం కాకుండా సమానత్వం,న్యాయం, మానవ గౌరవం కోసం సాగిన పోరాటాలకు నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ పి ఫిట్ కమిటీ సభ్యులు సిరాజుద్దీన్, సీతారామారావు, కృష్ణస్వామి, క్రాంతి కుమార్, సయ్యద్ అబ్బాస్, శ్రీధర్, మండల శ్రీనివాస్, కిషోర్ కుమార్, రవికుమార్, క్రాంతి, కృష్ణస్వామి, శ్రీనివాస్, ప్రజ్యోత్, నాగరాజు, నరేంద్ర, నరేందర్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

## -చౌటుప్పల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్, మే 1, క్రైమ్ మిర్రర్ :** యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా, స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని, నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి రావాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 12 వార్డుకు చెందిన యాదాద్రి శివ చరణ్ నూతనంగా ఏర్పాటు చేసిన హెల్తి హోమ్ ప్రొడక్ట్స్ హోల్ సేల్ అండ్ రిటైల్ షాప్ ని చౌటుప్పల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాక చిరంజీవి, ఎస్ కే జానీ బాబు, శివ, వెంకట్, శివాజీ,షాపు యజమాని తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు

**చౌటుప్పల్, మే 01, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ పరిధిలో శుక్రవారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ జెండాను ఎగరవేసి కార్మికుల ఐక్యతను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడే కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం 1104 యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్ , డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర రెడ్డి ,జిల్లా అదనపు కార్యదర్శి తిరుమలయ్య, సీనియర్ నాయకులు షకీల్ ,సుధాకర్,రామన్నపేటలో సబ్ డివిజన్లో రాములు ,సెక్షన్ లీడర్ చాంద్ పాషా, వలిగొండలో సెక్షన్ లీడర్ గాజుల మహేష్ , నారాయణపురంలో సెక్షన్ మీసాల శ్రవణ్ కుమార్, పోచంపల్లిలో సెక్షన్ లో బాబురావు, చౌటుప్పల్‌లో సెక్షన్ లీడర్ కడగంచి



ప్రభు,సబ్ డివిజన్ లీడర్ మిస్బాద్దీన్,యూనియన్ నాయకులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు



**చౌటుప్పల్, మే 1,క్రైమ్ మిర్రర్ :** సిపిఐ,ఏఐటీయూసీ ల ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. చౌటుప్పల్ లోని సిపిఐ పార్టీ కార్యాలయం ముందు జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1వ తేదీన రోజుకు 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు లక్షలాదిమంది నిరసన ప్రదర్శన నిర్వహించగా పోలీసులు జరిపిన కాల్పుల్లో కొంతమంది చనిపోగా వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా ఎగురవేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటం మరింత పదునెక్కించి ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుందన్నారు. . హమాలి, ఆటో, ట్రాన్స్పోర్ట్ ,కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,4 లేబర్ కోడ్లను, రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు 60 సంవత్సరాలు దాటిన వారికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ ,బోనస్, పెన్షన్, చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తంగేడు పెల్లి రోడ్డులో ఉన్న జెండాను పగిళ్ల మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ముందు ఏఐటియుసి జెండాను సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాపగల శంకరయ్య ఎగురవేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ , మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, రొండీ నరసింహ, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, రోషణ గారి అంజయ్య, ఎస్ ఏ రహమాన్, దాసరి కృష్ణ, వంటల వెంకటేష్, దాసరి మనోహర్, గుండెబోయిన నరసింహ, ఉబ్బు దర్శన్, కే సైదులు, విరిగి సంజీవ, బి యాదయ్య, ఏ బాబు, దాసరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు .

# స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి సేవలు చిరస్మరణీయం

## -మాధవరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

## -శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్

**చౌటుప్పల్,మే 01, క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి రాష్ట్ర మాజీ హోంశాఖ మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపూర్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహం వద్ద మాధవరెడ్డి అభిమానులు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహానికి ఉప సర్పంచ్ మీసాల నర్సింహ , శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుంద ర్ ముదిరాజ్ లు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ.. మాధవ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేశారని అన్నారు. అలాగే ఉమ్మడి




నల్లగొండ జిల్లా అభివృద్ధికి మాధవరెడ్డి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు.దండు మల్కాపూర్ గ్రామం ఇంత అభివృద్ధి పథంలో ఉందంటే ఆనాడు మాధవరెడ్డి చేసిన పనులే నని గుర్తు చేశారు . అయన ఆశయ సాధనకై దండు మల్కాపూర్ గ్రామానికి వారి సతీమణి ఉమా మాధవరెడ్డి పంపిణీ చేసినటువంటి ఘాట్ కంచె భూముల పంపిణి గ్రామానికి అందించిన కానుక అని తెలిపారు.సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర రాజకీ యాల్లోకీ ఎదిగిన మాధవరెడ్డి జీవితం నేటి తరం యువతకు ఆదర్శమని, మాధవరెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి అభిమానులు బుర్ర ముత్యాలు గౌడ్,చామట్ల బిక్షపతి,బుర్ర అయోధ్య గౌడ్,పటేల్ వెంకట్ రెడ్డి,పబ్బు శ్రీనివాస్ గౌడ్, సిలువేరు బిక్షపతి,జహంగీర్,అప్పీసు లింగ స్వామి, గుండ్ల లింగస్వామి,చందుపట్ల సాయి నేత,బాతరాజు శివక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.